RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 60 | ఆదివారం 28 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## సీషెల్స్ పర్యటనలో గ్లోబల్ సౌత్ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్తాం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు (శనివారం) నుంచి మూడు రోజుల పాటు సీషెల్స్ దేశంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకల్లో మోదీ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. సీషెల్స్ జాతీయ దినోత్సవంలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

వార్త 2లో




## పశ్చిమాసియాలో భారత్ ప్రభావం తగ్గిపోయింది: సోనియా

2



పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు.. పాలస్తీనా, గాజా సంక్షోభంపై కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుప డ్డారు. ఒక ఇంగ్లీష్ దిన పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె కేంద్ర ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు గుప్పించారు. పశ్చిమాసియా సంక్షోభంపై ప్రధాని మోదీ వహిస్తున్న 'రాతి మౌనం' దేశ ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆమె ఆరోపించారు.

2




## ఎబోలా భయంతో కేంద్రం చర్యలు.. ప్రయాణికులకు హెల్త్ డిక్లరేషన్ తప్పనిసరి

అంతర్జాతీయ ప్రయాణికులకు భారత ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. ఎయిర్ సువిధ 2.0 పోర్టల్‌ను పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు ప్రారంభించారు.

## గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలి

గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (వీఆఅఆర్‌వతీ ఎష్టబఎఝుశ్రీఝ చీఝుస్త్రవంఝుతీఝ =ఝశీ) ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికపై ఈరోజు(శనివారం) జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.




## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం: మంత్రి పొన్నం

2



### సమగ్ర ఓటరు జాబితా

## సవరణను ఎవరూ అడ్డుకోలేరు: కిషన్ రెడ్డి

హైదరాబాద్:



ప్రజల్లో చైతన్యం వచ్చిందని సర్ ప్రక్రియలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సర్ ప్రక్రియను ఇసి పార్టీలకు అతీతంగా నిర్వహిస్తోందని, సర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొందరికి నాలుగైదు ఓట్లు ఉన్నాయని గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారని, డూప్లికేట్ ఓట్లు, దొంగఓట్లను తొలగించేందుకే ఇసి సర్ ప్రక్రియను చేపట్టిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ లో ఎంతోమంది రోహింగ్యాలు అక్రమంగా ఉన్నారని, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వారికి ఓట్లు, రేషన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఉన్నాయని తెలియజేశారు. హైదరాబాద్ లో ఉంటున్న చాలామందికి రెండు ఓట్లు ఉన్నాయని, సమగ్ర ఓటరు జాబితా సవరణను ఎవరూ అడ్డుకోలేరని హెచ్చరించారు. ఇసి అధికారులకు తోడుగా వెళ్లే బిఎల్ వోలు, బిఎల్ఎలు స్థానికులేనని, బెదిరించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్ .. కర్ణాటక ప్రాజెక్టులకు అభ్యంతరం ఎందుకు చెప్పలేదు

2





2

## సుప్రీం కోర్టు తీర్పు.. దశాబ్దాల నాటి ఆస్తి తగాదాకు ఫుల్ స్టాప్

నాలుగు తరాలుగా కొనసాగుతున్న ఒక భూవివాదానికి సుప్రీం కోర్టు తాజాగా ఫుల్ స్టాప్ పెట్టింది.

# వి బి జి రామ్ జి బిల్లును రద్దు చేయాలి.

ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని జూలై 1న జరిగే గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి. సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నేతల పిలుపు



సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ 27 (అన్వేషనేత్రం):

:కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వి.బి.జి. రామ్‌జీ బిల్లు గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉందని, ఈ బిల్లును వెంటనే రద్దుచేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జూలై 1న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను బలహీనపరిచే ఎలాంటి చర్యలనైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే గ్రామాల్లో పని అడిగిన కూలీలకు తగినంత పని కల్పించడం లేదన్నారు. చేసిన పనులకు కూలి చెల్లింపులు వారాలు, నెలల తరబడి ఆలస్యం అవుతుందన్నారు . పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు లేకపోవడం వల్ల ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులను తగ్గించడం, పనిదినాలను పరిమితం చేయడం, సాంకేతిక నిబంధనల పేరుతో కూలీలను ఇబ్బందులకు గురిచేయడం వల్ల గ్రామీణ పేదల జీవనం సంక్షోభంలో పడిందని ఆరోపించారు.

ఇలాంటి పరిస్థితుల్లో వి.బి.జి. రామ్‌జీ బిల్లు అమల్లోకి వస్తే గ్రామీణ పేదల ఉపాధి అవకాశాలు మరింత తగ్గిపోవడంతో పాటు, ఉపాధి హామీ చట్టం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రామీణ కుటుంబాల ఆదాయం తగ్గి, వలసలు పెరిగి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు.

అందువల్ల కేంద్ర ప్రభుత్వం వి.బి.జి. రామ్‌జీ బిల్లును వెంటనే రద్దు చేసి, ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించడంతో పాటు, పనులు కోరిన ప్రతి కుటుంబానికి తగిన ఉపాధి కల్పించి, పెండింగ్ కూలి బకాయిలను వెంటనే చెల్లించి, ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించాలని నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సమస్యల పరిష్కారం కోసం జూలై 1న జరిగే గ్రామీణ సమ్మెను ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, రైతులు, మహిళలు, యువత, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దిన్నె గ్రామంలో ఘనంగా మొహరం పండుగ.



నేరేడుచర్ల జూన్ 27 అన్వేషనేత్రం

ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటిదైన మొహరం మాసంలో చివరి రోజు (అషూర) ప్రాముఖ్యత ఎంతో ప్రత్యేకమైనది. దైవ ప్రవక్త మనవళ్లు అయిన హాసన్ , హుస్సేన్ విరోచిత త్యాగాలను స్మరించుకుంటూ ఈ పవిత్ర రోజును భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఈ పండుగ యొక్క ప్రత్యేకత. మొహరం (పీర్ల) పండుగను సందర్భించుకుని నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో ముస్లిం మత పెద్దలు పీర్ల పండుగ నిర్వాహకులు... షేక్ హుస్సేన్ , షేక్ రిజ్జు, సింగం సైదులు, సిరికొండ నాగయ్య, సిరికొండ మధు, షేక్ సైదా హుస్సేన్, లతీఫ్, పాషాల ఆధ్వర్యంలో మొహరం పండుగను చివరి రోజు దాకా సాంప్రదాయబద్ధంగా పీర్లకు బెల్లం పానకంను నైవేద్యంగా సమర్పించి ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు కులమతాలకతీతంగా హిందూ ముస్లిం ప్రజలు అగ్నిగుండం చుట్టూ అస్సాం దుగులో అంటూ అలావ్ త్రొక్కారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నర్సింగ చిన్న సోములు, ఉప సర్పంచ్ కందుల లలిత ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ్ సైదులు, సిపిఎం పార్టీ నాయకులు అల్వాల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ శ్రీను లను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో... కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని సైదులు , వల్లం శెట్ల నాగేశ్వరరావు, కట్ట బుజ్జయ్య , కట్ట వెంకటేశ్వరరావు, కట్ట శ్రీను, వార్డు మెంబర్స్ కోటమర్తి రేణుక నగేష్, కోడిరెక్క శ్రీను, నాయిని రామచంద్రు, వల్లంశట్ల భుజంగారావు , వల్దాస్ సునీల్, పెండెం హరిబాబు , అరేకంటి ప్రమోద్, యల్లబోయిన మధు, కోడిరెక్క అరుణ, యడవల్లి అరుణ శ్రీను, యడవల్లి అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ ల్యాబ్ టెక్నీషియన్ నోటిఫికేషన్ లో ఎం ఎల్ టి , డి ఎం ఎల్ టి, అభ్యర్థులుకు అవకాశం కల్పించాలి.

హైదరాబాద్, జూన్ 27, (జన దర్పణం )




పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, డి. యం.ఈ . డాక్టర్ నాగేంద్ర ని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఇటీవల విడుదల చేసిన టిమ్స్ నోటిఫికేషన్ లో కేవలం బిఎస్సి ,ఎం ఎల్ టి అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఇవ్వడం తో రాష్ట్రంలో వేలాది మంది అభ్యర్థులు ఎం ఎల్ టి . డి ఎం ఎల్ టి చేసిన వారు నష్ట పోతున్నారని వీరంతా నష్టపోతూ చాలా మంది కాంట్రాక్టు, ఔటసోర్సింగ్ పద్ధతిలో చాలా సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారు. కావున వీరికి అన్ని నోటిఫికేషన్ లో అవకాశాలు ఇవ్వాలని డి ఎం ఈ నాగేందర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించడం జరిగింది.ఈ విషయం పై స్పందించిన డి ఎం ఈ డాక్టర్ . నాగేందర్ సార్ నిమ్స్ యాజమాన్యంతో మాట్లాడి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిస్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య, ప్రధాన కార్యదర్శి, అజయ్., రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర రవీందర్ రాష్ట్ర కోఆర్డినేటర్ తలారి ప్రవీణ్, నాయకులు ప్రశాంత్, ఉదయ్, తలారి మధువన్, సందీప్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం






నేరేడుచర్ల:- జూన్ 27 అన్వేషనేత్రం

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల 2026--27 సంవత్సరానికి గాను నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా మాజీ గవర్నర్, మోటివేటర్, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ గోలి అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సభ్యత్వమే మన గౌరవాన్ని, సేవాభావాన్ని సమాజంలో మరింత పెంచుతుందని అన్నారు. ప్రతి లయన్ సభ్యుడు సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొని, క్లబ్ సేవలను మరింత విస్తృత పరచాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల 2026-27 కు గాను నూతన అధ్యక్షులుగా షేక్ యూసుఫ్, కార్యదర్శిగా సరికొప్పుల నాగేశ్వరరావు, కోశాధికారిగా బదావత్ సైదులు నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు.అలాగే ఉపాధ్యక్షులుగా నీలా శ్రీనివాస్, చిత్రం విశ్వనాథ్, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, తదితరులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ కామా వెంకటేశం, రీజినల్ చైర్పర్సన్ ఏచూరి భాగ్యలక్ష్మి, చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారామరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, చార్టర్ సభ్యులు రాచకొండ రామ్మోహన్ రావు, రాచకొండ అంజయ్య, బాల వెంకటేశ్వర్లు, పూర్వ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, జిలకర రామస్వామి మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమంలో నూతన కమిటీ సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తూ క్లబ్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతిజ్ఞ చేసింది.

# కోదాడ హైవేపై కలకలం

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం వద్ద హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి పక్కన ఇద్దరు వ్యక్తుల మృతదే హాలు అనుమానాస్పద స్థితిలో లభ్యమవడంతో కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతులను బీహార్ రాష్ట్రానికి చెందిన రాజేష్, శివాజీగా గుర్తించారు. వీరిద్దరూ గత రెండేళ్లుగా కోదాడలోని ఓ రైస్ మిల్లులో హమాలీలుగా పనిచే స్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక సమా చారం ప్రకారం .. గత రాత్రి మద్యం సేవించిన అనంతరం ద్విచక్ర వాహనంపై కోదాడ వైపు వస్తుండగా ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నా రు. అయితే జాతీయ రహదారి పక్కనే మృతదే హాలు, సమీపంలో ద్విచక్ర వాహనం, దుస్తులు కని పించడంతో ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ రోడ్డు ప్రమా దమా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరిం చిన అనంతరం మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# మేమొచ్చినప్పుడు డబ్బులు రెడీగా ఉంచాలే..

## జ్యువెలరీ షోరూమ్‌లో రౌడీషీటర్ల వీరంగం!

బంజారాహిల్స్ లోని ఓ ప్రముఖ జ్యువెలరీ షోరూమ్‌లోకి చొరబడి, కత్తితో బెదిరించి వసూళ్లకు పాల్పడటానికి ప్రయత్నించిన రౌడీషీటర్ల ఉదంతం నగరంలో తీవ్ర కలకలం రేపింది. మేము ఎప్పుడు వచ్చినా డబ్బులు సిద్ధంగా ఉంచాల్సిందే అంటూ షోరూమ్ సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బంజారాహిల్స్ రోడ్ నెం.10లో ఉన్న శ్రీసాయి జగదాంబ పెరల్స్ అండ్ జ్యువెలర్స్ షోరూమ్‌కు అలీమ్, యూనస్ అనే ఇద్దరు వ్యక్తులు వచ్చారు. లోపలికి ప్రవేశించిన వెంటనే వారు అక్కడి మేనేజర్ పంకజ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ఒక్కసారిగా కత్తి తీసి మేనేజర్‌ను బెదిరిస్తూ, తమకు భారీ మొత్తంలో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాము ఎప్పుడు షోరూమ్‌కు వచ్చినా అడిగినంత డబ్బు సిద్ధంగా ఉంచాలంటూ హుకుం జారీ చేస్తూ అక్కడ కాసేపు వీరంగం సృష్టించారు.ఈ హఠాత్పరిణామంతో షాక్‌కు గురైన మేనేజర్ పంకజ్, నిందితులు వెళ్లిన వెంటనే ధైర్యం చేసి బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయడంతో పోలీసులు తక్షణమే స్పందించారు. నిందితులపై కేసు నమోదు చేసి రంగంలోకి దిగిన పోలీసులు, గాలింపు చర్యలు చేపట్టి అలీమ్, యూనస్‌లను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు అధికారికంగా వెల్లడించారు.

# దివ్యాంగ చిన్నారుల కోసం ఉచిత ఈ-ఆటో సేవలు: ప్రారంభించిన మంత్రి సీతక్క



దివ్యాంగ చిన్నారుల జీవితాల్లో ఆత్మవిశ్వాసం, ఆశాభావాన్ని నింపేలా ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బుద్ధిమాంద్యం, ఆటిజం, ఇతర అభివృద్ధి లోపాలు ఉన్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఉచిత రవాణా సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ఈ-ఆటోలను రాష్ట్ర మంత్రి సీతక్క, సీఈఓ దివ్య దేవరాజన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఆటోలు కేవలం వాహనాలు మాత్రమే కావని, దివ్యాంగులు, వారి కుటుంబాలకు ఆత్మగౌరవాన్ని, మెరుగైన అవకాశాలను తీసుకొచ్చే ఆశాకిరణాలని మంత్రి ఈ సందర్భంగా అభివర్ణించారు.ఈ సేవలను ప్రారంభించిన అనంతరం మంత్రి సీతక్క, సీఈఓ దివ్య దేవరాజన్ నైబర్‌హుడ్ కేంద్రాలకు చెందిన ఇద్దరు దివ్యాంగ చిన్నారులతో కలిసి ఈ-ఆటోలో ప్రయాణించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రతి చిన్నారికి సురక్షితమైన, ఎలాంటి ఆటంకాలు లేని రవాణా సదుపాయాన్ని కల్పించాలన్న ప్రభుత్వ నిబద్ధతకు ఈ కార్యక్రమమే నిదర్శనమని వారు స్పష్టం చేశారు.ఈ సరికొత్త చొరవ ద్వారా నైబర్‌హుడ్ కేంద్రాలకు, దివ్యాంగ చిన్నారుల ఇళ్లకు మధ్య ఉచిత రవాణా సదుపాయం లభిస్తుంది. రవాణా కష్టాల కారణంగా తమ పిల్లలను పునరావాస కేంద్రాలకు తీసుకురాలేని కుటుంబాలకు ఇంటి వద్దనే సురక్షితమైన, నమ్మకమైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుంది. తద్వారా చిన్నారులు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య, కౌన్సెలింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులకు హాజరయ్యేందుకు అవకాశం కలుగుతుంది. ఇది వారి పునరావాస సేవల్లో అంతరాయాన్ని తొలగించడమే కాకుండా, వారి సమగ్ర అభివృద్ధికి, మెరుగైన జీవన ప్రమాణాలకు ఎంతగానో దోహదపడుతుందని అధికారులు వెల్లడించారు.

# కేసీఆర్ విజన్ అద్భుతం..

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌పై మేఘాలయ సీఎం ప్రశంసలు: కేటీఆర్



హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) అద్భుతమైన నిర్మాణం పట్ల మేఘాలయ ముఖ్యమంత్రి సంగ్మా తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు.ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన మేఘాలయ సీఎం సంగ్మా.. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి అక్కడి పోలీసులతో ముచ్చటించారని కేటీఆర్ పేర్కొన్నా రు. ఆ భవన నిర్మాణ శైలిని చూసి ఇంత గొప్పగా ఎలా కట్టారని ఆయన ఆశ్చర్యపోయారని చెప్పారు. ఈ మేరకు సంగ్మా తనకు స్వయంగా ఫోన్ చేసి కేసీఆర్ విజన్, ఆయన ఆలోచనా విధానంపై ప్రశంసలు కురిపించారని వివరించారు.తమలాంటి యువ ముఖ్యమంత్రులు, నాయకులు కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడి నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని సంగ్మా అన్నారని, తన తరఫున కేసీఆర్‌కు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలియజేయాలని కోరినట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాట యోధుడే పాలకుడైతే, రాష్ట్రాన్ని సాధించిన నాయకుడే స్వయంగా పరిపాలిస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చెప్పడానికి ఇదే అత్యుత్తమ ఉదాహరణ అని కేటీఆర్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# తగ్గేదేలే.. హస్మత్‌పేట్‌లో హైడ్రా బుల్డోజర్ల గర్జన: అక్రమ నిర్మాణాల కూల్చివేత



హైదరాబాద్‌లో అక్రమ కట్టడాలు, భూకబ్జాలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) మరోసారి ఉక్కుపాదం మోపింది. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మిస్తున్న కట్టడాలపై అధికారులు శనివారం ఉదయం నుంచే కఠిన చర్యలు చేపట్టారు. తగ్గేదేలే అనే రీతిలో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, మేడ్చల్ జిల్లా పరిధిలో భారీ కూల్చివేతలను నిర్వహించారు.అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్మత్పేట్ సర్వే నంబర్-1లో ఉన్న పురావస్తు శాఖకు చెందిన విలువైన భూమిని కొందరు కబ్జా చేసి, అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో పూర్తి సమాచారంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు, జేసీబీలతో సదరు అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు.ఈ కూల్చివేతల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేదా ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు ఘటనా స్థలంలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ, ప్రజా భూముల పరిరక్షణే ధ్యేయంగా తమ ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ ఆక్రమణదారులపై ఇలాంటి కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

### నాణ్యత, భవిత

# లక్ష్యంగా విద్యా సంస్కరణలు



ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ అంశం ప్రస్తుతం విద్యా రంగంలో అత్యంత చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలను సుమారు 27 వేల నుంచి 4 వేల వరకు తగ్గించి, చిన్న చిన్న పాఠశాలలను విలీనం చేసి మెరుగైన సౌకర్యాలు కలిగిన పెద్ద పాఠశాలలను ఏర్పాటు చేయాలనే ఆలోచన ఒకవైపు ఉండగా, ప్రతి గ్రామం, తాండా, గూడెం, పల్లెలో పాఠశాల ఉండాలనే అభిప్రాయం మరోవైపు వినిపిస్తోంది. ఈ రెండు వాదనల వెనుక కూడా ప్రజాహితం, విద్యార్థుల భవిష్యత్తు, విద్యానాణ్యత అనే లక్ష్యాలే ఉన్నాయి. అందువల్ల ఈ సమస్యను కేవలం పాఠశాలల సంఖ్య తగ్గింపు లేదా పెంపు అనే కోణంలో కాకుండా, విద్యార్థులకు నాణ్యమైన, అందుబాటులో ఉండే విద్య ఎలా అందించాలనే దృక్పథంతో చూడాలి. ప్రతి గ్రామంలో పాఠశాల ఉండాలనే వాదన వెనుక బలమైన సామాజిక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా పేదలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లి చదవడం అనేక సందర్భాల్లో కష్టసాధ్యమవుతుంది. చిన్న పిల్లలు రెండు లేదా మూడు కిలోమీటర్లు పాఠశాలకు వెళ్లాల్సి వస్తే, వారి హాజరు తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా బాలికల చదువుపై ప్రతికూల ప్రభావం పడవచ్చు. విద్యార్థుల డ్రాపౌట్ రేటు కూడా తగ్గుతుంది. అందుకే స్వాతంత్ర్యం తర్వాత భారతదేశంలో ప్రతి గ్రామానికి ఒక పాఠశాల అనే లక్ష్యంతో ప్రభుత్వాలు ముందుకు సాగాయి. అయితే కాలం మారింది. నేటి విద్యా అవసరాలు గతంతో పోలిస్తే చాలా భిన్నంగా ఉన్నాయి. ప్రస్తుతం కేవలం పిల్లలను పాఠశాలలో చేర్చడం మాత్రమే కాదు, వారికి నాణ్యమైన విద్య అందించడం కూడా అంతే ముఖ్యమైన అంశం. ఒకే ఉపాధ్యాయుడు ఐదు తరగతులకు బోధించే పాఠశాలలో విద్యార్థులు ఎంతవరకు నాణ్యమైన విద్యను పొందగలరనే ప్రశ్న సహజంగానే వస్తుంది. ఒక ఉపాధ్యాయుడు ఒకేసారి మొదటి తరగతి నుంచి ఐదవ తరగతి వరకు బోధన నిర్వహించడం చాలా కష్టం. బోధన, మూల్యాంకనం, రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ కార్యక్రమాల అమలు వంటి బాధ్యతల మధ్య విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపడం సాధ్యం కాదు. ఫలితంగా పిల్లలలో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందకపోవచ్చు. మంచి తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ విద్యా సదుపాయాలు కలిగిన పాఠశాలలను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో కూడా గణనీయమైన ప్రయోజనాలు ఉన్నాయి. ఒకే ప్రాంగణంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉండడం వల్ల ప్రతి తరగతికి ప్రత్యేక బోధన అందుతుంది. విద్యార్థుల మధ్య పోటీ వాతావరణం ఏర్పడుతుంది. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయుల మధ్య పరస్పర సహకారం పెరుగుతుంది. మొత్తంగా విద్యా నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంటుంది. అయితే నాణ్యత పేరుతో అందుబాటును పూర్తిగా విస్మరించడం కూడా సరైన పరిష్కారం కాదు. ఒక గ్రామంలోని చిన్న పాఠశాలను మూసివేసి, పిల్లలను 2 నుంచి 5 కిలోమీటర్ల దూరంలోని పాఠశాలకు పంపడం ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో ఇది పెద్ద సమస్యగా మారవచ్చు. ఆగని రైతుల అప్పులు, ఆత్మహత్యలు ూంజవతీఅంవఎవత్ అందువల్ల పాఠశాలల విలీన ప్రక్రియను యాంత్రికంగా కాకుండా స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలి. ఈ సమస్యకు సానుకూలమైన, సమతుల్యమైన పరిష్కారం ఏమిటంటే, అందుబాటు, నాణ్యత అనే రెండు లక్ష్యాలను కలిపి ముందుకు వెళ్లడం. జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో చిన్న పాఠశాలలను విలీనం చేసి పూర్తి స్థాయి పాఠశాలలను ఏర్పాటు చేయవచ్చు. కానీ దూరప్రాంత గ్రామాలు, తాండాలు, గూడెల్లో పాఠశాలలను పూర్తిగా మూసివేయకుండా ప్రాథమిక స్థాయిలో కొనసాగించాలి. మొదటి నుంచి మూడవ తరగతి వరకు గ్రామ స్థాయిలోనే విద్య అందించి, పై తరగతుల కోసం సమీపంలోని సమగ్ర పాఠశాలలకు అనుసంధానం చేయవచ్చు. అలాగే విద్యార్థులకు ఉచిత పాఠశాల బస్సులతోపాటు, వసతి గృహాలు వంటి సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలి. పాఠశాల విలీనంవల్ల ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదు. జుట్టుకు కాలుష్యం ఎసరు ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. డిజిటల్ తరగతులు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, ఇంటర్నెట్ సదుపాయాలు గ్రామీణ పాఠశాలలకు కూడా అందుబాటులోకి తేవాలి. ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన విద్యా వ్యవస్థలను పరిశీలిస్తే, కేవలం పాఠశాలల సంఖ్య కాదు, విద్యా నాణ్యత, ఉపాధ్యాయుల సామర్థ్యం, విద్యార్థుల అభ్యాస ఫలితాలే ముఖ్యమని తెలుస్తుంది. అదే సమయంలో పాఠశాలలు పిల్లలకు చేరువలో ఉండాలని కూడా వారు నిర్ధారించారు. కాబట్టి మన దేశంలో కూడా ఈ రెండు అంశాల మధ్య సమతుల్యత అవసరం. అంతిమంగా చూస్తే, ప్రతి గ్రామంలో ఒక భవనం ఉండడమే పాఠశాల కాదు; అలాగే పెద్ద భవనం ఉండడమే నాణ్యమైన విద్యకు హామీ కూడా కాదు. విద్యార్థికి మంచి ఉపాధ్యాయుడు, సరైన విద్యా వాతావరణం, సురక్షితమైన ప్రాంగణం, ఆధునిక సదుపాయాలు అన్నీ కలిసి నిజమైన పాఠశాలను నిర్మిస్తాయి. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో పిల్లవాడి ప్రయోజనంనే కేంద్రబిందువుగా తీసుకుని, అందుబాటు కోల్పోకుండా నాణ్యత పెంచే విధానాన్ని అనుసరిస్తేనే విద్యా రంగంలో శాశ్వతమైన సానుకూల మార్పు సాధ్యమవుతుంది.

## మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

## రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

**గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం**

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యాడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

**ఎంఎస్‌ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్‌ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్‌ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్‌ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.




# దోసపహాడ్‌లో శ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు హాజరు

పెన్‌పహాడ్ మండలంలోని దోసపహాడ్ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ సూరమాంబ దేవి సమేత శ్రీ కంఠ మహేశ్వర స్వామి, వనం ఎల్లమ్మ -- వనం మైసమ్మ దేవతల









ప్రతిష్ఠ, కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు గారుఈ సందర్భంగా స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ అభివృద్ధితో పాటు గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉండడం కోసం 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేయించిన సర్వోత్తమ్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.

# అసైన్డ్ భూమిని కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి:- కాంగ్రెస్ నాయకుడు బూడిద ప్రేమ్ కుమార్

యాంకర్:- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 395, 396 లో సుమారు అయిదు ఎకరాల అసైన్డ్ భూమిలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి అమ్ముకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈ అసైన్డ్ భూములను పీ ఓటీ కింద జప్తు చేసుకుని ప్రజా అవసరాలకు ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డీవో, ఎమ్మార్వో గార్లను వేడుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి కుంటోళ్ళ యాదగిరి అనే వ్యక్తి అసైన్డ్ భూములపై కన్నేసి కబ్జా చేసి వ్యాపారం చేసి అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారని యువజన కాంగ్రెస్ విభాగం నాయకులు ఆరోపిస్తున్నారు. అదే స్థలంలో కాళికాదేవి దేవాలయ నిర్మాణం జరిగితే ఆ నిర్మాణాలను అడ్డుకుని దేవాలయాన్ని తొలగించి ఆ స్థలాన్ని కూడా




అమ్ముకునే ప్రయత్నంలో ఆలయంలో నివాసమున్న వారిపై కూడా దౌర్జన్యానికి దిగుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇట్టివారిపై పోలీసులు, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని బూడిద ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.







నకిరేకల్ పట్టణానికి చెందిన గారె మురళి మోహన్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి., నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబా సాహెబ్ గూడెం కి చెందిన గద్దపాటి శంకరయ్య కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి., నకిరేకల్ పట్టణానికి చెందిన తౌనుపునూరి సైదయ్య కుమార్తె నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..







చిట్యాల పట్టణానికి చెందిన రావుల మల్లారెడ్డి కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి.,కట్టంగూర్ మండలం పరడ గ్రామానికి చెందిన కుడుకుంట్ల శంకర్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి.,పాలడుగు గ్రామానికి చెందిన శివరాత్రి ఆశోక్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,గుర్రంపోడు మండలంలో,బోడపాడు గ్రామం నందు"శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట,నూతన శిలా ధ్వజస్తంభ మహోత్సవ" కార్యక్రమానికి గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు,భక్తులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సర్పంచులు,ఉప సర్పంచులు మరియు మండల నాయకులతో కలిసి హాజరై శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట చేసినా స్థానిక శాసనసభ్యులు





గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

# జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ గా అనిత

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 27 (అన్వేషనేత్రం):**

: జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ గా అనిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన లక్ష్మణ్ నాయక్ ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ పై వెళ్లగా జనగాం నుండి ఆమె సూర్యాపేట జిల్లాకు వచ్చింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.









ఈరోజు అనగా 27/06/2026 రోజున తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ నకిర కంటి వెంకటమ్మ వెంకటయ్య గార్ల కనిష్ట పుత్రిక అనూష గణేష్ ల వివాహ వేడుక నెల్లికుదురు వీఖ= గార్డెన్ లో వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట చిత్తలూరి శ్రీనివాస్, సోమయ్య, యాదయ్య, చంద్రయ్య, రామ్మూర్తి, మరియు ప్రవీణ్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



ఈరోజు అనగా 27/06/2026 రోజున తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ నిమ్మల ఆదిలక్ష్మి వెంకన్న గౌడ్ దంపతుల కనిష్ట పుత్రిక శ్రావణి రాజు గౌడ్ ల వివాహ వేడుక మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఎస్సార్ ఫంక్షన్ హాల్లో జరగగా వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు వారి వెంట తొర్రూర్ మండల మాజీ అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గారు, సోమయ్య గారు, శ్రీనివాస్ గారు, యాకయ్య గారు మరియు పాల బుగ్గల చంద్రయ్య గారు తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# పాలకుర్తి, కొడకండ్ల మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో సమావేశమైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు..

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ా×=) కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు..పాలకుర్తి, కొడకండ్ల మండల కేంద్రాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో





సర్పంచులు, పార్టీ ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు సంబంధిత దీూలతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల నమోదు, సవరణ, ధృవీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు..ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత



విలువైనదని పేర్కొన్న వారు, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి అర్హ ఓటరు హక్కు కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు..రాబోయే రోజుల్లో ప్రతి బూత్ పరిధిలో పార్టీ నాయకులు మరింత చురుకుగా పనిచేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు..

# గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది-- ఎమ్మెల్యే బాలు నాయక్



**నల్లగొండ, జూన్ 27 ( అన్వేషనేత్రం ):**

వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన "ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర" సభలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయన గిరిజనుల అభివృద్ధి, సామాజిక న్యాయం అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, "జన్మనిచ్చిన అమ్మను మరవద్దు -- పునర్జన్మనిచ్చిన ఇందిరమ్మను మరవద్దు" అని పేర్కొంటూ గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా సామాజిక న్యాయం సాధించిన ఘనత అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు. గిరిజనులు, ఎరుకలు, యానాదులు వంటి వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని ఆయన వివరించారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం, గిరిజన గురుకులాల స్థాపన, రోడ్లు, తాగునీరు, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమయ్యాయని చెప్పారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కూడా గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్, అభివృద్ధి మరియు సామాజిక న్యాయం కోసం గిరిజన సమాజం కాంగ్రెస్‌కు మద్దతు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నల్లగొండ సభకు మంత్రి సీతక్కకు మంత్రి కోమటిరెడ్డి ఆహ్వానం..పరస్పర సన్మానాలతో ఆత్మీయత



**నల్లగొండ,జూన్ 27 ( అన్వేషనేత్రం ):**

రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ నాయకుల మధ్య సత్సంబంధాలకు నిదర్శనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మంత్రి సీతక్కల భేటీ నిలిచింది. నల్లగొండ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనున్న హైబ్రిడ్ రోడ్స్ ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి సీతక్కను ఆమె నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "సీతక్క నాకు సొంత సోదరిలాంటి వారు. ప్రజాసేవలో ఆమె చేస్తున్న కృషి అభినందనీయం" అంటూ ఆమెపై తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. ఇక నల్లగొండలో జరగనున్న అభివృద్ధి కార్యక్రమానికి సీతక్క హాజరుకావడం వల్ల కార్యకర్తలకు, ప్రజలకు మరింత ఉత్సాహం కలుగుతుందని మంత్రి కోమటిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీలో ఇద్దరు మంత్రులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకోవడం, సన్మానించుకోవడం కాంగ్రెస్ పార్టీలో ఐక్యతకు, నాయకుల మధ్య ఉన్న సాన్నిహిత్యానికి ప్రతీకగా నిలిచిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నల్లగొండలో జరిగే శంకుస్థాపన కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధిలో మరో కీలక అడుగుగా నిలుస్తుందని నేతలు పేర్కొన్నారు.

# అన్వేషనేత్రం నల్గొండ జిల్లా రిపోర్టర్ గా అక్రిడేషన్ కార్డు అందుకున్న యాదన్నకు ఆర్థిక శుభాకాంక్షలు ????

మీ,
సహచర్ అన్వేషనేత్రం
రిపోర్టర్
మిర్యాలగూడ
మేరుగు భరత్ కుమార్




# నల్లగొండలో శ్రీ రూబీ స్కాన్ సెంటర్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**నల్లగొండ, జూన్ 27 (అన్వేషణేత్రం):**

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రూబీ స్కాన్ సెంటర్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్కాన్ సెంటర్‌ను ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ మొహమ్మద్ అష్రఫ్ అలీ గౌరవ అతిథిగా పాల్గొనగా, శ్రీమతి వంగూరి నవ్యశ్రీ రాఖీ ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరయ్యారు. డా. శ్రీకాంత్ పెరిక (ఎం.బి.బి.ఎస్., డి.ఎన్.బి.--రేడియో డయాగ్నోసిస్) ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతిక పరికరాలు, నాణ్యమైన నిర్ధారణ సేవలతో ఈ స్కాన్ సెంటర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నల్లగొండ ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడాలని ఆకాంక్షించారు. నామమాత్రపు రుసుములతో నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలు అందించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. వైద్య రంగంలో ఈ కేంద్రం విశ్వసనీయ సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు. డా. శ్రీకాంత్ పెరిక మాట్లాడుతూ, గత పదేళ్లుగా న్యూఢిల్లీలో రేడియో డయాగ్నోసిస్ విభాగంలో సేవలందించి విలువైన అనుభవాన్ని సంపాదించిన అనంతరం స్వస్థలమైన నల్లగొండలో ఈ వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన స్కానింగ్, నిర్ధారణ సేవలు అందించేందుకు తమ బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్రి శ్రీనివాసరెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్లగొండ మాజీ జడ్పిటిసి వంగిరి లక్ష్మయ్య ,డాక్టర్ తల్లి దండ్రులు రూతమ్మ–భీమయ్య, కుటుంబ సభ్యులు శిల్పాదేవి– సంతోష్ కుమార్, గ్రీష్మ –డానియల్ తదితరులు పాల్గొన్నారు. భీమయ్య, ఆయన కుమార్తెలు అతిథులను ఘనంగా సత్కరించారు. వైద్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శ్రీ రూబీ స్కాన్ సెంటర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# 34వ వార్డు ఎర్రకుంట వాగు పూడికతీత పనులు ప్రారంభం.....

వరద నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు....

మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు...







వర్షాకాలంలో పట్టణ ప్రజలకు వరద ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఏర్నేని కుసుమ వెంకటరత్నం బాబు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలోని 34వ వార్డు ఎర్రకుంట వాగులో పూడికతీత, గుర్రపు డెక్క,పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు పనులను ఆమె స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. ?ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో వాగులో పూడిక, వ్యర్థాల కారణంగా వరద నీరు సాఫీగా ముందుకు సాగక పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకే వర్షాలు పడకముందే ముందస్తు చర్యలతో వాగును శుభ్రం చేయిస్తున్నామని వివరించారు. వరద నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా వెళ్లేలా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు, 33 వ వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి ఏసు పాదం, డి ఈ సాయి లక్ష్మి, తోట శ్రీను, పుల్లయ్య, గోపయ్య, తిరుప్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు......

# మాదిగ హక్కుల దండోరా గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడిగా కుక్కమూడి కుమారస్వామి నియామకం: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ, జూన్ 27**

మాదిగ హక్కుల దండోరా (వీఎణ) సంస్థను రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ పరిధిలో మరింత బలోపేతం చేయడం, మాదిగ సమాజ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం లక్ష్యంగా శ్రీ కుక్కమూడి కుమారస్వామి గారిని గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడిగా నియమించినట్లు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల తెలిపారు. ఈ నియామక పత్రాన్ని సంస్థ రాష్ట్ర సలహాదారు కొమ్ముల బాబు మాదిగ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాట్లాడుతూ, మాదిగ సమాజ అభ్యున్నతి, ఎస్సీ వర్గీకరణ అమలు, సామాజిక న్యాయం, యువతకు నాయకత్వ అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై గ్రేటర్ వరంగల్‌లో సంస్థను మరింత బలోపేతం చేయడంలో కుక్కమూడి కుమారస్వామి కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కుక్కమూడి కుమారస్వామి మాట్లాడుతూ, రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మాదిగ హక్కుల దండోరా ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు (రిటైర్డ్ హెడ్‌మాస్టర్) కొమ్ముల బాబు, శంకర్ తదితర రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## వర్ధన్నపేట నియోజక వర్గంలోనీ 03 డివిషన్ పైడిపల్లి ఆరెపల్లి కొత్తపేట కార్పొరేషన్ (పరిధి) పట్టణ ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులకు పాత్రికేయులకు నమస్కారములతో....

## కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకు నాయకులకు కుటుంబ సభ్యులకు అందరికీ నమస్కారములు??




౹ా జ జ అధ్యక్షులు గౌరవ
మహేష్ కుమార్ గౌడ్ గారూ
రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులుగౌరవ
కవ్వం పల్లి సత్యనారారాయణ గారు
ముఖ్యంగా
వర్ధన్నపేట నియోజక వర్గం కనుక గౌరవ
వర్ధన్నపేట మీూా ఖ= నాగరాజ్ ంఱతీ గారి
నాయకత్వంలో ఆదేశం తో
వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ గారి
ఆదేశానుసారం
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్టెంట్‌లో పదవులు...

03 .వ డివిజను లో పైడిపల్లి ఆరెపల్లి కొత్తపేట
విలీన గ్రామాలు కార్పొరేషన్ పరిధి లో ఉండగా
అధికారపార్టీ నేతలు నాయకులు కార్యకర్తలు యువత మహిళలు
03 వ డివిజన్ కమిటీకి తీవ్ర పోటీ ఉండటం వలన
గౌరవ
మీూా చీుఖ్తుథీుయ ంఱతీ సలహా సూచనలతో
రేపు/ 28::06::2026 రోజున డివిషన్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కమిటీఏర్పాటుకు
పోటీ పడే ఆశావహుల నుండి మీ మీ బయోడేటా తో కూడిన దరఖాస్తులను తీసుకోవటం కోసం
మధ్యాహ్నము 02 గంటలకు పైడిపల్లి
కాంగ్రెస్ పార్టీ కార్యాలమునకు వస్తున్నాను
కనుక సకాలంలో అందరూ రావలసిందిగా విజ్ఞప్తి
చిలువేరు శ్రీనివాస్ చైర్మెన్
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ూజ ువజుఋతీఎవత్
9963059686

# ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రైల్వే స్పేర్ పార్ట్స్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ లో ఉద్యోగావకాశలు పూర్తి చేసిన వారికి గొప్ప అవకాశం

ఇమ్మీడియేట్ జాయినింగ్స్ ంఫ్రీ ఫుడ్ ంఫ్రీ అకౌమడేషన్
కట్టేబోయిన అనిల్ కుమార్
ఏక్ ఫౌండేషన్
ఐటిఐ జాబ్స్ ఫర్ రూరల్ యూత్
నాగార్జునసాగర్ నియోజకవర్గం



# రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల పనులకు శ్రీకారం




జూన్ 28న నల్గొండ జిల్లాలోని కనగల్ లో సీఎం రేవంత్ రెడ్డి గారి చేతులమీదుగా శంకుస్థాపన..
.6,092 కి.మీ. మేర 441 రోడ్ల అభివృద్ధి.
రూ.13,006 కోట్లతో భారీ రహదారి ప్రాజెక్టు.
వేగవంతమైన, సురక్షితమైన రవాణాకు ప్రాధాన్యం..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్





ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించినటువంటి తొర్రూర్ పట్టణ 11వ వార్డు వాస్తవ్యులు మండల సోమన్న గారి కుటుంబానికి గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నటువంటి నిరంతర ప్రక్రియలో భాగంగా వారి కుమారులైన శివ, మనీ లకు ఒక క్వింట బియ్యం ఆర్థిక సహాయం చేసినటువంటి పెద్దలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు ఈ కార్యక్రమంలో మండల శ్రీను , వెంకన్న, రమేష్, జగదీష్, సోమయ్య, యాకయ్య, చంద్రయ్య, మరియు యాకయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# భట్టిని గారిని కలసిన బీర్ల అయిలయ్య గారు, చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు,



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారిని మర్యాదపూర్వకంగా కలసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్సీ, కురుమ సంఘం చైర్మన్ ఎగ్గే మల్లేశం గారు,రాష్ట్ర నాయకుడు శివకుమార్ గారు,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర లో ,ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి అంశాలు,వివిధ విషయాలను చర్చించారు.

# మేరు కుల సంక్షేమ భవన ప్రారంభోత్సవానికి బీర్ల అయిలయ్య గారిని ఆహ్వానించిన భవన కమిటీ సభ్యులు.

యాదగిరిగుట్ట సమీపంలోని సురేంద్రపూరి దగ్గరలో నూతనంగా నిర్మించిన మేరు సంక్షేమ భవనం ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారిని ఆహ్వానించిన మేరు సంక్షేమ భవన కమిటీ సభ్యులు. జులై 5వ తేదీ ఆదివారం రోజు మేరు సంక్షేమ భవనం ప్రారంభిస్తున్నట్లు మేరు సంక్షేమ భవనం అధ్యక్షుడు కొత్తకొండ పురుషోత్తం మేరు, సలహాదారు కొత్త భాస్కర్, ఉపాధ్యక్షుడు డి కొండ శ్రీనివాస్ గారు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిఆర్వో ఆదిమూలం సురేష్ మేరు గారు, బీర్ల అయిలయ్య గారికి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.



# హెలెన్ కిల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల నైబర్‌హుడ్ సెంటర్లకు ఆటో వాహనాల పంపిణీ.

హెలెన్ కిల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల సాధికారతను ప్రోత్సహించే ఉద్దేశంతో








ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో దివ్యాంగుల నైబర్‌హుడ్ సెంటర్లకు ప్రత్యేక ఆటో వాహనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సితక్క గారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు. ముఖ్యఅతిథిగా హాజరై హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అవసరమైన సేవలను గ్రామస్థాయిలో అందించేందుకు నైబర్‌హుడ్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ ఆటో వాహనాల ద్వారా దివ్యాంగులకు గ్రామస్థాయిలో సేవలను మరింత వేగంగా, సమర్థవంతంగా అందించే అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా వక్తలు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్, జిల్లా ఓపీలు, మండల సమైక్య ఓపీలు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు...

"డ్రగ్ ఫ్రీ నల్లగొండ--డ్రగ్ ఫ్రీ తెలంగాణ" లక్ష్యంతో 2కే రన్ నిర్వహణ

# జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఐఏఎస్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,






**నల్లగొండ,జూన్ 26 (అన్వేషనేత్రం ) :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో ఎన్.జి. కళాశాల నుంచి క్లాక్ టవర్ వరకు 2 కిలోమీటర్ల అవగాహన రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, యువత, పోలీసు అధికారులు, ప్రజలతో కలిసి రన్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ శాఖలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజ శాంతిభద్రతలకు కూడా ముప్పుగా మారుతుందని అన్నారు. మత్తు పదార్థాల విక్రయాలు లేదా అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు."డ్రగ్ ఫ్రీ నల్గొండ -- డ్రగ్ ఫ్రీ తెలంగాణ" లక్ష్యంతో నిర్వహించిన ఈ 2కే రన్ ద్వారా యువతలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని అందించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సీఐ నాగరాజు, ఎస్ఐలు సైదా బాబు, శివ ప్రసాద్, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లగొండలో రేపు సీఎం సభ-- ట్రాఫిక్ ఆంక్షలు, ప్రత్యామ్నాయ మార్గాలు విడుదల

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్లగొండ, జూన్ 27 ( అన్వేషనేత్రం ):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేపు (ఆదివారం) నల్లగొండ పట్టణంలోని ఎన్.జి. కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్) తెలిపారు.సభకు భారీగా జనసమూహం హాజరయ్యే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

**ప్రత్యేక మార్గాలు -- పార్కింగ్ సౌకర్యాలు:**

మిర్యాలగూడ, తిప్పర్తి వైపు నుంచి వచ్చే వాహనాలు దుప్పలపల్లి--పానగల్ మార్గం ద్వారా సభా ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. ఈ వాహనాలకు కళాభారతి, మేకల అభినయ్ స్టేడియం, ఆర్య సమాజ్, రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు.సాగర్, దేవరకొండ, కనగల్, మునుగోడు వైపు నుంచి వచ్చే వాహనాలు మునుగోడు బైపాస్ మీదుగా పట్టణంలోకి ప్రవేశించి రాఖిల్స్ కాలనీ, వి.టి. కాలనీ, ఎల్.వి. పెట్రోల్ బంక్, ఆర్.ఆర్.ఆర్, రాఘవేంద్ర కాలనీ, రవీందర్ నగర్ ప్రాంతాల్లో పార్కింగ్ చేయాలని సూచించారు.ద్విచక్ర వాహనాల కోసం పోలీస్ పరేడ్ గ్రౌండ్, బీట్ మార్కెట్ వద్ద ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించారు.పూర్తి ఆంక్షలు ఉన్న మార్గాలు: ఎన్.జి. కళాశాల వైపు వెళ్లే క్లాక్ టవర్ నుంచి డి.టి.సి, మహిళా ప్రాంగణం, డీఈఓ కార్యాలయం వరకు మార్గంలో ట్రాఫిక్ పూర్తిగా నిలిపివేయనున్నట్లు తెలిపారు.పానగల్ ప్రాంత ప్రజలు రామాలయం--బస్టాండ్ మార్గాన్ని వినియోగించాలని సూచించారు. హైదరాబాద్ రోడ్డు ప్రాంత వాహనదారులు వివేకానంద విగ్రహం వైపు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని పేర్కొన్నారు. సభకు హాజరయ్యే వాహనాలకు మాత్రమే ప్రాంగణం వైపు అనుమతి ఉంటుందని, సాధారణ వాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ప్రజలు ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతతకు నిలయం--వశిష్ట విహార్‌లో ఘనంగా గృహప్రవేశ మహోత్సవం





**నల్లగొండ, జూన్ 27 ( అన్వేషనేత్రం) :**

నల్లగొండపట్టణానికి సమీపంలో ప్రశాంత వాతావరణంలో ఉన్న వశిష్ట విహార్‌లో నూతన గృహప్రవేశ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ప్రకృతి సౌందర్యానికి దగ్గరగా, అన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ వాసస్థలంలో బ్రహ్మశ్రీ కె.వి. శర్మ పర్యవేక్షణలో పల్లవి, రుద్రాదిత్య, దాక్షాయిని, చంద్రయ్య ఈశ్వరమ్మ కుటుంబాల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాస్తు పూజ, హోమం, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పీఏ మధుసూదన్ రెడ్డి, అలాగే బంధువులు, శిష్యులు, సన్నిహితులు, కార్పొరేటర్లు మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. హాజరైనవారు తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీర్వాదాలు అందుకున్నారు. ప్రశాంత వాతావరణం, ఆధ్యాత్మిక కార్యక్రమాల సమ్మేళనంతో వశిష్ట విహార్ ప్రాంతం భక్తి భావంతో కళకళలాడింది.


RNI.No. TELTEL/2010/32434
అన్వేషణేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# వైభవ్ సూర్యవంశీకి ప్రత్యేక డ్రెస్సింగ్ రూమ్


భారత సీనియర్ క్రికెట్ జట్టులోకి దూసుకొచ్చిన 15 ఏళ్ల ఓపెనింగ్ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ అరంగేట్రానికి ముందే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. త్వరలో జరగబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌ల కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్న ఈ టీనేజ్ స్టార్, బ్రిటన్ పర్యటనలో ఒక వింతైన పరిస్థితిని ఎదుర్కోబోతున్నాడు. అతను మైనర్ (చిన్నపిల్లవాడు) కావడంతో అక్కడి 'మైనర్ల రక్షణ నిబంధనల' ( ప్రకారం అతనికి పర్యటన పొడవునా ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. యునైటెడ్ కింగ్‌డమ్ క్రికెట్ నిబంధనల ప్రకారం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని 'అండర్-16' ఆటగాడిగా (మైనర్‌గా) పరిగణిస్తారు, పెద్దవాడిగా కాదు. బ్రిటన్ చట్టాల ప్రకారం మైనర్లయిన ఆటగాళ్లు వయసులో పెద్దవారైన మిగతా జట్టు సభ్యులతో కలిసి డ్రెస్సింగ్ రూమ్‌లను గానీ, షవర్ (స్నానపు) గదులను గానీ పంచుకోవడానికి వీల్లేదు.





# వన్డే ప్రపంచకప్ 2027లో రో-కో ఆడాలి

వన్డే ప్రపంచకప్ 2027లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడటంపై వస్తున్న పుకార్లకు రవిచంద్రన్ అశ్విన్ గట్టి కౌంటర్ ఇచ్చాడు. వీరిద్దరిపై పనిగట్టుకుని కొందరు నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డాడు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వచ్చే ప్రపంచకప్‌లో రో-కో కచ్చితంగా ఆడాలని స్పష్టం చేశాడు. అలాగే బీసీసీఐ సెలక్టర్లు కూడా వీరి భవితవ్యంపై ఇప్పుడే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటే.. ఎలాంటి గందరగోళం లేకుండా వారు పూర్తి నమ్మకంతో టోర్నీకి సిద్ధమవుతారని అశ్విన్ సూచించాడు. టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ .. భవితవ్యంపై భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా రోహిత్, కోహ్లీ అడుగులు వేస్తున్నారు. కానీ వారు ఈ మెగా టోర్నీలో ఆడతారా.. లేదా అనే అంశంపై బీసీసీఐ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వడం లేదు.




# అక్షితా రాజ్‌తో ఆకాశ్ దీప్ వివాహం

భారత పేస్ బౌలర్ ఆకాశ్ దీప్ ఇటీవల పెళ్లి చేసుకున్నాడు. తన పెళ్లికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అయితే పెళ్లిక హాజరైన ఓ అతిథి రోహిత్, కోహ్లి, ధోనీని ఎందుకు పిలవలేదు అంటూ అడగ్గా.. ఆకాశ్ దీప్ చమత్కారంగా సమాధానమిచ్చాడు. వారణాసికి వాళ్లు వచ్చి ఉంటే పెళ్లి ఎవరైనా జరిగనిచ్చేవారా? అంటూ ఫన్నీగా చెప్పాడు. ప్రస్తుతం గాయాల భారిన పడ్డ ఆకాశ్ దీప్ జట్టులో చోటు కోల్పోయాడు. టీమిండియా పేస్ బౌలర్ ఆకాశ్ దీప్ ఇటీవల వారణాసిలో అంగరంగ వైభవంగా అక్షితా రాజ్‌ను వివాహం చేసుకున్నాడు. తన పెళ్లి వేడులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అభిమానులు, టీమిండియా ఫ్యాన్స్ అందరూ ఆకాశ్‌కు కామెంట్స్ రూపంలో శుభాకాంక్షలు తెలిపారు. అయితే, ఈ వివాహానికి హాజరైన ఓ అతిథి ఆకాశ్ దీప్‌ను ఓ ఆసక్తికర ప్రశ్న అడగ్గా, అంతకంటే ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు ఆకాశ్ దీప్. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీని వివాహానికి ఎందుకు ఆహ్వానించలేదంటూ ఒక అతిథిని ఆకాశ్ దీప్‌ను ప్రశ్నించాడు. దానికి ఆకాశ్ దీప్ సరదాగా స్పందిస్తూ వాళ్లు వస్తే ఇక్కడ వారణాసిలో పెళ్లి జరగనిస్తారా? అంటూ ఫన్నీగా జవాబిచ్చాడు. ధోనీ, విరాట్, రోహిత్ వంటి స్టార్ క్రికెటర్లు పెళ్లికి హాజరైతే భారీ సంఖ్యలో అభిమానులు తరలివస్తారు.. అప్పుడు పెళ్లి వేడుక ప్రశాంతంగా సాగదు కదా అన్న అర్థంలో ఆకాశ్ దీప్ చమత్కారంగా కామెంట్స్ చేశాడు.


RNI.No. TELTEL/2010/32434
అన్వేషణేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# ఓజి -2 సీక్వెల్‌కు పవన్ రెడీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఓజీ 2' రానున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా, తాజాగా ఆ సినిమా పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం గురువారం ఒక స్పెషల్ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'గంభీర కథ సిద్ధమవుతోంది.




# మామ సినిమాకు అల్లుడు క్లాప్

రాజధాని అమరావతిలో నందమూరి నటసింహం బాలకృష్ణ 112వ చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. సినిమా ప్రారంభోత్సవ వేడుకలకు మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరై.. క్లాప్ కొట్టి, కెమెరా స్విచ్ఆన్ చేశారు. ఈ సందర్భంగా హీరో బాలకృష్ణ మాట్లాడుతూ.. సినిమా ఓపెనింగ్ కోసం వచ్చిన మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా మొదటి షాట్‌ను డైరెక్ట్ చేసిన నందమూరి తేజస్వినికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సినిమాకి క్లాప్ కొట్టి 20 సంవత్సరాలు అయ్యిందన్నారు. ఏపీలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. పర్యాటక రంగం, సినీ పరిశ్రమ రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని బాలయ్య తెలిపారు. సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. సినిమాతో పాటు థియేటర్ ఎకనామిని ప్రోత్సహిస్తామన్నారు. ఏఐ టెక్నాలజీతో సినిమా పరిశ్రమను మరింత ఉన్నతికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సినిమాలు అమరావతి నుంచే ప్రారంభం కావాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సినీ పరిశ్రమకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.



# సందీప్ కిషన్ సూపర్ సుబ్బు

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త వెబ్ సిరీస్ 'సూపర్ సుబ్బు'. నెట్‌ఫ్లిక్స్ సంస్థ అందిస్తున్న మొట్టమొదటి ఒరిజినల్ తెలుగు సిరీస్ ఇదే కావడం విశేషం. తాజాగా ఈ సిరీస్ అఫీషియల్ ట్రైలర్‌ను నెట్‌ఫ్లిక్స్ ఇండియా విడుదల చేసింది. 'డీజే టిల్లు' ఫేమ్ డైరెక్టర్ మల్లిక్ రామ్ ఈ కామెడీ డ్రామా సిరీస్‌ను తెరకెక్కించారు. బాలీవుడ్ 'లిటిల్ థింగ్స్' ఫేమ్ మిథిలా పాల్కర్ ఈ సిరీస్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఒక అమాయక యువకుడు, అత్యంత సంప్రదాయ గ్రామం, అసాధ్యమైన ఓ ఉద్యోగం అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌తో ఈ సిరీస్ వస్తోంది. సుబ్రమణ్యం చిలుకూరి రావు అలియాస్ సుబ్బు అనే ఒక అమాయక పల్లెటూరి యువకుడికి ఎవరూ వెళ్లడానికి ఇష్టపడని 'మాకీపూర్' అనే వింత ఊరికి పోస్టింగ్ వస్తుంది. తన తండ్రి కుకటేశ్వరరావు ముందు పరువు నిలబెట్టుకోవాలని ఆ ఊరిలో అడుగుపెట్టిన సుబ్బుకి అక్కడ ఊహించని షాక్ తగులుతుంది. దేశంలోనే అత్యధిక సంతానోత్పత్తి రేటు ఉండి, జనాభా నియంత్రణ లేని ఆ ఊరి జనాలకి మనోడు సెక్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా పాఠాలు చెప్పాల్సి వస్తుంది. ఒకవైపు జాబ్ టెన్షన్స్, లవ్ ప్రాబ్లమ్స్, ఇంకోవైపు ఊరి జనాల అపార్థాల మధ్య సుబ్బు పడే ఇబ్బందులు,

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434